మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# బంజారా సమాజానికి సద్గురువు 'సంత్ సేవాలాల్ మహారాజ్'

## - రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని, వారి మార్గదర్శకంలో గిరిజన బంజారాలు అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను గురువారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలోని సేవాలాల్ భవన్ లో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నలుమూలల ఉన్న తాండాల నుండి గిరిజనులు హాజరు కాగా లంబాడి మహిళలు తమ సాంప్రదాయ దుస్తులతో మహిళలు నృత్యాలతో అలరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కొల్లాపూర్ పట్టణంలోని మాధవ స్వామి గుడి నుండి కొల్లాపూర్ ఈదమ్మ రోడ్డు మార్గం గుండా సభ స్థలం వరకు బైక్ ర్యాలీతో గిరిజన సాంప్రదాయ నృత్యాలతో బైకుపై వేలాదిమంది గిరిజన మహిళ యువతి యువకులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. సేవాలాల్ మహారాజ్, మేరమ యాడి దేవతకు మహాబోగ్ (హెూమం) కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, లంబాడి పూజారులతో కలిసి సాంప్రదాయ బద్ధంగా హెూమంలో నెయ్యి, కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు. నాగర్ కర్నూలు జిల్లాలోని సమస్త ప్రజలు ఆయురారోగ్యాలు, ధన ధాన్యాలతో వర్ధిల్లె విధంగా ఆశీర్వదించాలని ప్రార్థించారు.



●అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... చదువుతోనే అభివృద్ధి సాధించవచ్చని అందువల్ల ప్రతి బంజారాలు చదువుకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉన్నత చదువులు పొందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, గిరిజనులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శప్రాయుడని, జీవ హింస చేయరాదని, అబద్ధం మాట్లాడవద్దు, దొంగతనాలు చేయవద్దు, మాంసాహారం తినోద్దని బోధించారని గుర్తు చేశారు. సేవాలాల్ 286వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, ఇందుకు రాష్ట్రంలో రూ. 3.00 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. తన నియోజకవర్గంలో సేవా లాల్ దేవాలయాన్ని నిర్మించేందుకు అదేవిధంగా ఇప్పుడు ఉన్న సేవా లాల్ భవన్ అన్ని వసతులతో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రతి తండాలో గిరిజనులు నాటు సారాను తయారు చేయవద్దని, ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే సారాను దూరం చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. అందుకు ప్రతి ఒక్కరికి కావలసిన జీవనోపాదులను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.



●నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..... సంత్ సేవాలాల్ తన బోధనల ద్వారా మన జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని, హింస, మత్తు, ధూమపానాలకు దూరంగా ఉండాలని హితువు పలికి యావత్ ప్రజానీకానికి

మిగతా 2లో

# రూ.7.50 కోట్లతో ఆర్టీఏ కార్యాలయ నిర్మాణం

## - నెల రోజుల్లో ఆర్టీఏ కార్యాలయాన్ని సిఫ్ట్ చేయండి
## - స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం ఫర్ణీకరెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా రోడ్డు రవాణ సంస్థ నూతన కార్యలయా భవన సముదాయాన్ని రూ. 7.50 కోట్లతో త్వరలోనే నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం ఫర్ణీకరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని లోకాయపల్లి లక్ష్మమ్మకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్టీఏ కార్యాలయ నిర్మాణం చేపట్టే ప్రభుత్వ 5 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. యాద్గీర్ రోడ్‌లోని ఆర్టీఓ కార్యాలయాన్ని నెల రోజుల్లో ఇక్కడికి సిఫ్ట్ చేయాలని ఆర్టీఏ మేఘా గాంధీకి ఎమ్మెల్యే సూచించారు. ప్రస్తుతం నెల రోజుల్లో ట్రాక్ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం తాత్కాలిక షెడ్యూల్ ఏర్పాటు చేసి సేవలను వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. త్వరలోనే టెండర్లు పూర్తి అయి పనులు వేగవంతంగా అవుతాయన్నారు. ఆర్టీఏ కార్యాలయం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడంతో అభివృద్ధికి అడుగులు పడతాయన్నారు. అ పక్కనే ఉన్న స్థలం పై ఎమ్మెల్యే అరా తీశారు. బైరంకొండ శివారు వరకు ప్రభుత్వ భూములు దాదాపు 92 ఎకరాల వరకు ఉంటాయని ఎక్లాస్‌పూర్ వాసులు ఎమ్మెల్యేకు తెలియజేశారు. గతంలో ఇక్కడే 50 ఎకరాలు సైనిక్‌స్కూల్ కోసం ప్రతిపాదనలు పంపించారని, రెండు ఎకరాలు ఎక్సైజ్‌శాఖ కార్యాలయానికి భూమి

మిగతా 2లో

# జిల్లాలో చికెన్ అమ్మకాలను వెంటనే నిలిపివేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లాలోని మదనాపురం మండలం లోని ఓ పౌల్ట్రీ ఫామ్‌లో కోళ్లు అంతుచిక్కని వ్యాధితో మృత్యువాత పడిన నేపథ్యంలో సమీప ప్రాంతాల్లో చికెన్ అమ్మకాలను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్‌తో కలిసి మదనా పురం మండల పరిధిలోని కొన్నూరు శివారులోని పౌల్ట్రీ ఫామ్‌ను పరిశీలించారు. కోళ్ళు ఏ విధంగా మృత్యువాత పడ్డాయి అనే విషయంపై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని, సంబంధిత కోళ్ల ఫారం యజమానిని ఆరా తీశారు. ఇటీవల బయటకి ఏమైనా కోళు అమ్మారా అని ప్రశ్నించగా, ఎవరికి అమ్మలేదని చనిపోయిన వాటన్నిటినీ ఫామ్ సమీపంలోనే పూడ్చి వేసినట్లు యజమాని బదులిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్నూరు గ్రామంలో గాని, సమీపంలో ఉన్న చికెన్ దుకాణాలను తెరవనీయ వద్దని, ఎవరైనా అమ్మకాలు జరిపితే వెంటనే బైండోవర్ చేసి, చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు ఆదేశించారు. ఎవరూ చికెన్ అమ్మడానికి వీల్లేదని ఆదేశించారు. సమీపంలోని ఇతర పౌల్ట్రీ ఫారంలను సైతం పశుసంవర్ధక శాఖ అధికారులు సందర్శించి పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు. ఏదైనా ఫామ్‌లో కోళ్లకు అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే స్టాక్ బయటికి వెళ్లకుండా ఆపివేయాలని ఆదేశించారు. కొన్నూరు సంఘటనపై శాంపిల్స్ విబిఆర్‌ఐకి పరీక్షల కోసం పంపినట్లు తెలిపారు. ల్యాబ్ నుంచి రిపోర్ట్స్ వచ్చిన తర్వాత కారణాలు ఏంటి అనే వివరాలు తెలుస్తాయని చెప్పారు. కొన్నూరు పౌల్ట్రీ ఫార్మ్ ఘటనపై కోడి పిల్లలు సరఫరా

మిగతా 2లో

# ఎన్ఎంఐఎంఎస్ యూనివర్శిటీలో ఫుడ్ పాయిజన్..

## - 27 మంది విద్యార్థులు అస్వస్థత
## - 2 రోజులుగా ఆస్పత్రికి తరలించకుండా యాజమాన్య నిర్లక్ష్యం
## - సందర్శించిన ఎమ్మెల్యే, కళాశాల నిర్వాహకులపై ఆగ్రహం



**జడ్చర్ల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోలేపల్లిసెజ్‌లో ఉన్న ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్ జరిగి 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగు చూసింది. 2 రోజులక్రితం జరిగిన ఈ సంఘటనలో విద్యార్థులు పెద్ద ఎత్తున అస్వస్థతకు గురయ్యారు. విషయం బయటికి పొక్కితే కళాశాలకు చెడ్డపేరు వస్తుందనే ఉద్దేశంతో యూనివర్సిటీలోనే వైద్యసేవలు అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యలతో చెలగాట మాడారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులను, మీడియాను సిబ్బంది లోపలికి అనుమతిఇవ్వలేదు. దీంతో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి హుటాహుటినయూనివర్సిటీకి చేరుకున్నారు. 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై యూనివర్సిటీ గదుల్లోనే వైద్యసేవలు పొందుతుండటాన్ని గమనించారు. విద్యార్థులు అస్వస్థతకు గురైతే మెరుగైన వైద్యం అందించాల్సింది పోయి.. ఇక్కడే వైద్యంచేస్తారా... ఎందుకు ఈ నిర్లక్ష్యం

మిగతా 2లో

## బంజారా సమాజానికి సద్గురువు 'సంత్ సేవాలాల్ మహారాజ్'

(మొదటిపేజీ తరువాయి)

ఆదర్శంగా నిలిచారని, బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి అని, దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి కృషి చేశారని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో మనమందరం పయనించి ఆయన ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ కోరారు.ప్రతి ఒక్కరూ జాతి అభ్యున్నతికి కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాముఖ్యత ఇస్తూ విద్యను ప్రేమించాలని సూచించారు. ప్రకృతిని ప్రేమిస్తూ ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత మన జాతి మీదే ఉందని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, లంబాడి గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## రూ.7.50 కోట్లతో ఆర్టీఏ కార్యాలయ నిర్మాణం

(మొదటిపేజీ తరువాయి)

కెటాయించేందుకు గ్రామ పంచాయితీలో తీర్మాణాలు చేసినట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆ గ్రామస్థులను ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ చైర్మన్ ఆర్.శివారెడ్డి, ఆర్టీఏ జిల్లా మెంబర్ పోషల్ రాజేశ్‌కుమార్, జిల్లా మత్స్యసహకార సంఘం అద్యక్షులు కాంతుకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్ చారీ, రాజురెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లాలో చికెన్ అమ్మకాలను వెంటనే నిలిపివేయాలి

(మొదటిపేజీ తరువాయి)

చేసిన సంబంధిత కంపెనీ ప్రతినిధులను పిలిపించి విచారణ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొన్నూరు గ్రామంలో పర్యటించి చికెన్ దుకాణాలను తనిఖీ చేశారు. చికెన్ అమ్మడానికి వీల్లేదని దుకాణదారులకు తెలియజేయాలని సూచించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీవో, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఫుడ్ పాయిజన్..

(మొదటిపేజీ తరువాయి)

అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు తీసుకువెళ్లండి.. లేదంటే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఎమ్మెల్యే సిబ్బందిని హెచ్చరించారు. దీంతో 108 వాహనాలను రప్పించి మెరుగైన వైద్యం కోసం అస్వస్థతకు గురైన విద్యార్థులనుఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని బయటకు పోకుండా యూనివర్సిటీ సిబ్బంది వ్యవహరిచ్చిన తీరుపై పలువురు విమర్శిస్తున్నారు.

## ఆర్.బి.ఎస్.కే ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కే) ఏంఎచ్ టీ - 2,4 టీం ల ఆధ్వర్యంలో గురువారం వనపర్తి మండల పరిధిలో గల చిట్యాల,నాగవరం ఎం.జె.పిలు, జడ్పీ.హెచ్.ఎస్, మైనార్టీ స్కూల్ లలో 6,7,8,9 తరగతులు చదువుతున్న 100 మంది విద్యార్థుల ను వనపర్తి జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చి కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ఆర్.బి.ఎస్.కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పరిమళ లు హాజరైనారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి కి వైద్య పరీక్షలు నిర్వహించి ఏ విధమైన లోపాలు కనిపించిన వారికి చికిత్స అందించాలని ఆర్.బి.ఎస్.కే సిబ్బందికి సూచించారు.ఆరోగ్యపరంగా ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు వివరిస్తూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. కంటి వైద్య నిపుణులు డా శ్రీధర్, ఆర్.బి.ఎస్.కే ఎం.హెచ్.టి 2,4 టీం ల సిబ్బంది డా స్వప్న,డా రఘు,డా మతిన్, ఫార్మసిస్టులు శ్రీవిద్య, ఫైజాశబ్నం, పీ.ఎం.వో మురళి, ఏ.ఎన్.ఎం లు లక్ష్మి,విజయ తదితరులు ఉన్నారు.

## 23న అడ్డాకులలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో ఆదివారము జీవీకేఆర్‌ఎస్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మహబూబ్ నగర్ నరాల నిపుణుడు డాక్టర్ జీవీకేఆర్ గౌడ్ ఆధ్వర్యంలో అడ్డాకుల ఎస్‌బిఐ బ్యాంకు ప్రక్కన ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ జీవీకేఆర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అడ్డాకుల మండల పరిసర ప్రాంత ప్రజలు బీపీ, పల్స్ వేయిట్, బీఎంఐ, ఆర్‌బీఎస్, హెచ్‌బిఏ1సి, లిపిడ్ ప్రొఫైల్, ఈసీజీ తదితర ఆరోగ్య సేవలను ఈ మెగా హెల్త్ క్యాంప్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోండి

### - ఇంజనీరింగ్ విద్యలో పట్టు సాధించండి - పొలిటికల్ సైన్స్ లెక్చరర్ సి కృష్ణయ్య



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు. సి కృష్ణయ్య, ఎన్ కృష్ణకుమారి, కె శిల్పా, ఎం నవీన్‌కుమార్ వచ్చే విద్యా సంవత్సరానికి తమ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ బాగా పెంపొందించడానికి తమ వంతు కృషి చేస్తూ, జిల్లా ఉన్నత బాలికల పాఠశాల పెబ్బేరుకు సందర్శించడం జరిగింది. ఆ పాఠశాల 10వ తరగతి విద్యార్థినీలతో తెలుగు అధ్యాపకురాలు ఎన్ కృష్ణకుమారి మాట్లాడుతూ, కళాశాల అన్ని రకాల క్లాస్ రూమ్స్ మంచి వసతులతో కూడుకొని ఉన్నదని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన తరగతి గదులతో, విద్యార్థులు మానసికంగా ఎదగడానికి ఆటలు ఆడుకోవడానికి విశాలమైన క్రీడమైదానంతో, కళాశాలకు అలంకారణంగా నిలిచిన పూల మొక్కలు చెట్ల మధ్యన, కళాశాల నిర్మితమై ఉన్నదని, అన్ని సబ్జెక్టుల లెక్చరర్స్ ఉన్నారని, మీరు పదవ తరగతి మార్చ్ లో జరగబోయే పరీక్షలో బాగా రాసి మంచి మార్కులు సాధించి,మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పొందవలసిందిగా ఆ విద్యార్థినీలకు సూచించడం జరిగింది. మా కళాశాలలో చేరిన విద్యార్థులకు, సబ్జెక్ట్స్ బోధనతోపాటు, అన్ని రకాల పోటీ పరీక్షలకు విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందని తెలియజేశారు. మా ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు జేఈఈ, మెయిన్స్ , నీట్ పరీక్షలకు విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. మా ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాలలో చేరడానికి ఎలాంటి ర్యాంకు వచ్చిన, ఇంజనీరింగ్ కళాశాల కేటాయించిన పది శాతం కోటాలో ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం పొందడానికి అవకాశం ఉంటుందని విద్యార్థినిలకు తెలియజేశారు. అలా చాలామంది విద్యార్థులు ఇంజనీరింగ్ చదువు చదివి పూర్తి చేశారని వివరించారు. ముఖ్యంగా అమ్మాయిలు ఎవరు కూడా చదువు మధ్యలో ఆపి వేయకూడదని, పై చదువులు చదవాలని, మీకు అందుబాటులో ఉన్న మా ఇంటర్మీడియట్ కళాశాలలో చేరాలని అన్ని రకాల వసతులతో మా కళాశాల నడుస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పొలిటికల్ సైన్స్ అధ్యక్షుడు సి కృష్ణయ్య మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థినిలకు పరీక్షల సమయమని, చాలా విలువైన సమయాన్ని కలిగి ఉంటారని, ఏ విద్యార్థిని కూడా, ఏ ఒక్కరు కూడా నిర్లక్ష్యంతో ,అజాగ్రత్తగా, అశ్రద్ధగా, చదువు పట్ల బాధ్యతారహితంగా ఉండరాదని, ఉన్నతమైన లక్ష్యం కోసం లక్ష్యాన్ని ఏర్పరచుకొని చదివాలని, అప్పుడే మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని విద్యార్థులకు సూచించారు. వచ్చే విద్యా సంవత్సరానికి మా ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థలో మధ్యాహ్న భోజనం అమలవుతుందని, ఆ విధంగా ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం నుండి మనకు మొదటి రెండవ సంవత్సరానికి కలిపి పదివేల రూపాయలు స్కాలర్షిప్లు విద్యార్థులకు అందుతాయని, ఏ ఒక్క విద్యార్థి కూడా ఎలాంటి అడ్మిషన్ ఫీజు ఉండదని, పాఠ్యపుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయబడతాయని తెలిపారు. మా కళాశాలలో చదివే విద్యార్థులు ప్రతి సంవత్సరం పోటీ పరీక్షలు రాయడానికి తమ ముందుగా కృషి చేస్తూ వస్తున్నారని, మా కాలేజీ విద్యార్థులు ఆణిముత్యాలుగా కొందరు విద్యార్థులు మంచి మార్కులతో ప్రైవేట్ కళాశాల విద్యార్థులకు, దీటుగా మార్కులు సాధిస్తూ వస్తున్నారని తెలియజేశారు. జనవరి నెలలో మా కళాశాల నుండి క్రికెట్ లో జిల్లా స్థాయిలో గెలిచి రాష్ట్రస్థాయిలో గెలుపొంది మొదటి ప్రైజ్ తీసుకురావడం జరిగిందని, నేషనల్ లెవెల్ లో శ్రీలంకలో త్వరలో క్రికెట్లో ఆడబోతున్నారని, అందుకు ప్రిన్సిపల్, అధ్యాపక బోధినేతర, కళాశాల సిబ్బంది అందరం కూడా చాలా గర్వపడ్డామని, ఆ విద్యార్థులను అభినందించడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం పరీక్షల్లో ఉన్నతమైన ఫలితాలను సాధించిన విద్యార్థులు గత జనవరి నెలలో, మన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులు గుర్తింపు సర్టిఫికెట్స్ అందుకున్నారని, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి అంజయ్య చేత అభినందించబడ్డామని అందుకు మేమంతా గర్వంగా ఫీల్ అవుతున్నామని ఈ సందర్భంగా బాలికల పాఠశాల విద్యార్థినీలకు తెలియజేశారు. అధ్యాపకులు నవీన్ కుమార్, శిల్ప మాట్లాడుతూ, మీ ఉజ్వల భవిష్యత్తుకు మేము నిరంతరం కృషి చేస్తామని, చదువులో వెనుకబడినటువంటి విద్యార్థులు గుర్తించి వారికి ప్రత్యేక క్లాసులు తీసుకుంటామని తెలిపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ ఇంటర్ విద్య వ్యవస్థను ఇంకా ఇంకా అభివృద్ధిలో బాటలో ప్రయాణింపచేయడానికి కృషి చేస్తున్నారని ,అందులో భాగంగా జిల్లా విద్యాధికారి అంజయ్య మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ అందరూ కూడా తమ వంతుగా విద్యార్థుల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని, విద్యార్థుల ప్రయోజనాలను, భవిష్యత్తును, దృష్టిలో ఉంచుకొని నాణ్యతమైన విద్యను అందించడానికి, విద్యార్థులు సమయపాలన పాటించడానికి, అందరూ క్లాసులకు వచ్చే విధంగా, విద్యార్థులు క్రమశిక్షణగా ఉండటానికి పాటు పడుతున్నారని తెలియజేశారు. మా కళాశాలలో ఎంపీసీ, బైపీసీ ,సీఈసీ, హెచ్ఈసి గ్రూపులు ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం లో కలవని తెలిపారు.మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్ కాలేజీలో 10 శాతం కోటాలో ఇంజనీరింగ్ నియంత్రణ ప్రవేశాల కమిటీ సూచించిన విధంగా సీటు పొందే అవకాశం ఉంటుందని విద్యార్థినిలకు వివరించడం జరిగింది. మీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మా కళాశాలలో మీ విద్యార్థులను చేర్పించండి అని అక్కడి ఉపాధ్యాయినీలకు మరియు విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయురాలు వరలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మా విద్యార్థినీలను మీ కళాశాలకు మేము మోటివేషన్ చేసిపంపిస్తున్నామని మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి కృష్ణయ్య, ఎన్ కృష్ణకుమారి, కె శిల్ప, ఎం నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# కార్మిక, ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్

### - ప్రభుత్వ రంగ సంస్థలను, పారిశ్రామిక రంగాన్ని ధ్వంసం చేసే బడ్జెట్

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. ఎన్. రమేష్




**అమరచింత, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్ యని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్. రమేష్ విమర్శించారు. గురువారం అమరచింత మున్సిపాలిటీలోని జిఎస్ భవనంలో తెలంగాణ బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న అధ్యక్షతన జరిగిన సిఐటియు మండల సదస్సులో రమేష్ మాట్లాడుతూ 2024-25 సంవత్సరంలో పారిశ్రామిక రంగానికి 564 కోట్లు కేటాయించగా ఈసారి బడ్జెట్లో 324 కోట్లు కోత విధిస్తూ బడ్జెట్ను కేటాయించడం సరి అయింది కాదని ఆయన ఆందోళన చెందారు. పారిశ్రామికవేత్తల ప్రభుత్వ రంగ సంస్థలను, పారిశ్రామిక రంగాన్ని ధ్వంసం చేసే విధంగా బడ్జెట్ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని రమేష్ పేర్కొన్నారు. దేశంలో నిరుద్యోగం, వేతనాలలో కోత, ప్రజల్లో కొనుగోలు శక్తి కుదించుకుపోవడం ఆర్థిక వ్యవస్థ డిమాండ్ పూర్తిగా తగ్గిపోయిందని ఆయన ఆందోళన చెందారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలను 26వేల రూపాయలను పెంచేటట్లు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కార్మికులు పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కే. రాఘవ, ఐద్వా సంఘం జిల్లా నాయకురాలు అనంతమ్మ, మున్సిపల్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, అంగన్వాడి జిల్లా నాయకురాలు నాగేంద్రమ్మ లు సదస్సులో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తిరుపతి, రంగన్న, మహేందర్, వజ్రమ్మ, రసీదా, వెంకటేశ్వరమ్మ, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు తప్పేలా లేవు : మాజీ ఎంపిటిసి జి. బలరాంరెడ్డి



**మక్తల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో 14 నెలల కాంగ్రెస్ పాలనలో రైతన్నలకు కష్టాలు తప్పేలా లేవని, ఎరువుల కోసం మళ్లీ రోజుల తరబడి క్యూ లైన్లలో నిలబడే దుస్థితి నెలకొందని మాజీ ఎంపీటీసీ జి.బలరాంరెడ్డి విమర్శించారు. యాసంగి సీజన్ కు సంబంధించి రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు సకాలంలో దొరక్క రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. పట్టణ కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం వద్ద రైతులు గత మూడు రోజులుగా యూరియా కోసం క్యూలైన్లలో వేచి ఉన్నప్పటికీ ఒక్క బస్తా కూడా రైతులకు దొరకడం లేదన్నారు. ఈ విషయమై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

## రైతు రుణమాఫీపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

### - జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి గట్టు మల్లేష్



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** రైతులకు ఇచ్చిన రూ.రెండు లక్షల రుణమాఫీ హామీని పూర్తిస్థాయిలో అమలు పర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గట్టు మల్లేష్ విమర్శించారు. గురువారం అడ్డాకుల మండల కేంద్రంలోని ఓ దాబాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు రుణమాఫీ ఏవి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు మళ్ళీ మళ్ళీ స్వీకరిస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. సన్నవడ్లకు క్వింటాల్ రూ.500 బోనస్ ఇవ్వలేదని, రైతు భరోసా ఎకరాకు 15000 ఇస్తామని, దాన్ని కుదించి 12000 కూడా ఇవ్వలేదని విమర్శించారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటూ రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని అన్నారు. రైతులకు ఇచ్చిన అన్ని హామీలను సక్రమంగా నెరవేర్చకుంటే రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు రమేష్, పిల్లి సూర్యనారాయణ, వెంకటేష్, బుచ్చన్న యాదవ్, రాజేందర్ శ్రీనివాసులు, చెన్నకేశవులు పాల్గొన్నారు

## అన్నదానం చేసిన మాజీ ఎంపిపి సుశీలరమేష్ నాయక్



**రాజాపూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని తిరుమలాపూర్‌లో శివాలయంలో మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ శివ స్వాములకు తన సొంత ఖర్చులతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఉన్నారు.

## మాజీ జడ్పీ చైర్మన్ సరితకు శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్టులు



**గద్వాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య నూతన గృహప్రవేశం సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు డేవిడ్ రాజ్ ముకుందరావులు సరిత తిరుపతయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, జమ్మిచేడు ఆనంద్, మాచర్ల వెంకటస్వామి గౌడ్, సీతాల్ కిషోర్ తదితరులు ఉన్నారు.

## కొల్లూరులో వీధి దీపాల స్తంభాల ఏర్పాటు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో 4వ,వార్డు నుండి చెరువు వరకు విద్యుత్ స్తంభాలు,వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డిల దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గురువారం స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాసు యాదవ్,స్థానిక నాయకులు,గ్రామ ప్రజలు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి, నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దుష్యంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# నేర రహిత సమాజమే మన అంతిమ ధ్యేయం

### - సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్నాం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి జిల్లా ఎస్పీ

### - రావుల గిరిధర్ ఐపీఎస్ నేర శాతం తగ్గింపుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

### - ఇసుక అక్రమ రవాణపై కఠినంగా వ్యవహరించాలి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** న్యాయం వైపు పనిచేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీసుశాఖ పట్ల మరింత నమ్మకం, గౌరవం పెంపొందించేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించి పెండింగ్ కేసుల గురించి తెలుసుకొని క్షేత్రస్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పలువిలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిఎస్పీ, సీఐలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని, తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు. రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక ఆధారాలను మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా,జవాబుదారీతనంతో ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలోనే పని చేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షా రేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు.మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలియజేసారు. ఈ నేర సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్ సప్లై గోదాం హమాలీలను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

### - సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరు రాములు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** సివిల్ సప్లై గోదాం హమాలీలను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరు రాములు అన్నారు. సివిల్ సప్లై గోదాం హమాలీల జిల్లా విస్తృత సమావేశం కల్వకుర్తి పట్టణంలోని సివిల్ సప్లై గోదాం ఆవరణలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరు రాములు పాల్గొని ప్రసంగించారు. సివిల్ సప్లై గోదాం హమాలీల రేట్ల ఒప్పందం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినప్పటికీ జీవో విడుదల కాలేదని గుర్తు చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అవుతున్నప్పటికీ జీవో విడుదల చేయకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో హమాలీలు సమ్మెకు దిగి పోరాడి సాధించుకునందున హమాలీలను అభినందిస్తున్నట్లు తెలిపారు. సివిల్ సప్లై గోదాం హమాలీలు రాష్ట్రవ్యాప్తంగా 5000 మంది ఉన్నారన్నారు, సిఐటియు అనుబంధ సంఘాలు దేశవ్యాప్తంగా అనేక రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నదని అన్నారు, రాబోయే రోజుల్లో కార్మిక వర్గమంతా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తమ హక్కుల కోసం ఐక్య పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు, ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్రెడ్డి, కె.వి.పి.ఎస్ జిల్లా కార్యదర్శి, పరశురాములు పాల్గొని మద్దతు తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాసులు సిపిఎం నాయకులు ఏపీ. మల్లయ్య, సివిల్ సప్లై గోదాం హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ .బాలయ్య స్థానిక నాయకులు యాదయ్య, కృష్ణ ,నరేష్ ,పర్వతాలు, జంగయ్య, బీరయ్య మల్లేష్ , శివ తదితరులు ఉన్నారు.

## ఐజలో హోరాహోరీగా జాతీయ స్థాయి కుస్తీ పోటీలు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ తిక్కవీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా జాతీయస్థాయి కుస్తీ పోటీలు ఘనంగా జరుగుతున్నాయి ఈ పోటీలకు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి పోటీలో పాల్గొనడానికి వచ్చిన 25 మంది పహిల్వాన్లు, ఈ పోటీలను తిలకించడానికి తరలివచ్చిన అశేష జనవాహిని ఉద్దేశించి దేవాలయ కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించడానికి కృషి చేస్తున్నామని అందుకు సహకరిస్తున్న మీ అందరికీ ధన్యవాదాలు అన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం మొదలుకొని వృషభరాజుల బల ప్రదర్శన వరకు ప్రతి ఒక్కరూ ప్రజాప్రతినిధులు కానీ ప్రజలు కానీ అన్ని రకాలుగా బ్రహ్మోత్సవాలను ముందుకు తీసుకెళ్తున్నారు ఇలాగే ఉంటే మన ఊరు మన జాతరను ప్రతి సంవత్సరం ఇంకా అట్టహాసంగా నిర్వహించుకుంటామని అన్నారు. ఇక ఈరోజు జరుగుతున్న జాతీయ కుస్తీ పోటీలలో భాగంగా విజేతలను అభినందిస్తూ ఇంకా వారి దైనందిన జీవితంలో ముందుకు వెళ్లాలని కోరారు. అనంతరం కుస్తీ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి కాంగ్రెస్ ఓబిసి కార్యదర్శి శిక్షావలి మాజీ కౌన్సిలర్ సీఎం సురేష్ తుప్పత్రాల వీరేష్ బుడగ జంగాల జిల్లా నాయకుడు అశ్వం మారెప్ప మాల.వీరేష్ దేవాలయ కమిటీ రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన జిలకర దానయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మెడికల్ రాజు, దేవని విష్ణు ఉప్పరి విష్ణు ఎర్రల పెద్ద రాములు చిన్న రాములు మధు హోటల్ రాములు వెంకటేష్ బాలయ్య తదితరులున్నారు

## ఉచితంగా కంటి అద్దాల పంపిణీ



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలంలోని కున్సిలో ఇటీవల ఎమ్మెల్యే సహకారంతో, కందూరు రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 50 మంది కంటి శాస్త్ర చికిత్స చేసుకున్న వారికి గురువారం రైతువేదికలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఆనంతరం వారికి ఉచితంగా మందులు, పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో తమ వంతు సహాయం చెస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు అందిస్తామన్నారు. ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఆనంతరం శాస్త్ర చికిత్స చేసుకున్న వారు ఎమ్మెల్యే కు ధన్యవాదములు తెలిపారు. నాయకులు రాజప్ప గౌడ, రవి కుమార్, అంజప్ప, నర్సింహ, సురేష్, సర్ఫరాజ్, నూరుద్దీన్, శ్రీనివాసులు, వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలానికి మోకాలి నడకన బయలుదేరిన వృద్ధుడు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లా తిమ్మాటి తిమ్మాజీపేట మండలం మారేపల్లి గ్రామానికి చెందిన బాల నాగయ్య (63) శివమాల ధరించి మోకాలి నడకన శ్రీశైలం మల్లన్న స్వామిని దర్శించుకోవడానికి బయలుదేరాడు. మారేపల్లి నుంచి గత ఎనిమిది రోజుల క్రితం బయలుదేరిన శివ భక్తుడు బాలనాగయ్య మోకాళ్లపై నడుచుకుంటూ గురువారం అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీ ఉమామహేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోకాళ్ళ నడకన మున్ననూరు మీదుగా దోమల పెంట చేరుకున్నారు. ఆయన వెంట అదే గ్రామానికి చెందిన శివ స్వాములు ఆయనను అనుకరిస్తూ శ్రీశైలం మల్లన్న స్వామి దర్శనానికి బయలుదేరారు.

## దాగూర్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం



**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ పట్టణ పరిధిలోని దాగూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం ను విధ్యార్థులు నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విషయం విద్యార్థుల్లోకి తీసుకెళ్లాలని వారి భవిష్యత్తు కు పునాది వెయ్యాలి అని ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో సామాజిక స్పృహ సమాజంలో ఎలా మెలగాలి అనే ప్రతి విషయంలో క్షుణ్ణంగా పరిశీలించవచ్చు వారు దగ్గరే ఉండి నేర్చుకునే అవకాశం ఉంటుంది కాబట్టి నిర్వహించాలని అన్నారు. ఈ స్వయం పరిపాలనా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా డిఇఒగా పూజిత,ఎంఈఓ గా మేఘన, హెచ్ఎం గా కృష్ణ వర్ధన్ వివిధ అధ్యాపకులుగా జోషిత, హరికృష్ణ, శ్రీనివాసులు, నవ్య, చక్రి, వేములత తదితర విద్యార్థులు వారి వారి పాత్రల్లో మెప్పించారు ఈ కార్యక్రమంలో ఈ విద్యార్థులతో పాటు పాఠశాల విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## చిర్ర శేఖర్‌రెడ్డికి వెలుగోముల గ్రామ ప్రజలు ఘనంగా సన్మాన కార్యక్రమం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్ష పదవి గ్రామ వ్యక్తికి రావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారులి ఈ కార్యక్రమంలో జగత్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిర్రా బాల్ రెడ్డి ,దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీధర్ రావు ,వీరాజీ ,చీమడి కృష్ణయ్య ,పి సత్యనారాయణ గౌడ్, మహేష్ కుమార్ ,రాజేందర్ రెడ్డి, చెన్నయ్య, శంకరయ్య, భాస్కర్ ,జరపటి సత్తయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పరిహారం పెరుగుతుంది.. మీకు న్యాయం జరుగుతుంది..

- పార్టీకన్నా, పదవికన్నా మీకు న్యాయం చేయడమే నాకు ముఖ్యం
- పరిహారం పెంచకుంటే సొంత పార్టీతోనే కొట్లాడుతా
- మీకు అన్యాయం జరిగితే మీతోపాటు ధర్నా చేస్తా
- ఉదండాపూర్ గ్రామస్తులకు అనిరుధ్ రెడ్డి హామీ
- ఉదండాపూర్‌లో జరిగేది సర్వే కాదు రీసర్వే అని స్పష్టీకరణ



**జడ్చర్ల, మేజర్‌న్యూస్:** తనకు పార్టీ కన్నా.. ఎమ్మెల్యే పదవి కన్నా నిర్వాసితులకు న్యాయం చేయడమే ముఖ్యమని.. న్యాయం జరగకపోతే తాను కూడా ధర్నాలో కూర్చుంటానని' జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ఇచ్చే మొత్తాలను ఖచ్చితంగా పెంచేలా చూస్తానని, అవార్డు పాసైన ఆరు నెలల లోపుగా నిర్వాసితులందరికీ పరిహారం మొత్తాలు అందేలా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఉదండాపూర్ ముంపు గ్రామస్తులతో గురువారం సమావేశమైన అనిరుధ్ రెడ్డి నిర్వాసితులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. తాను ఎమ్మెల్యేగా నెగ్గిన తర్వాత తొలిసారిగా అసెంబ్లీలో ఉదండాపూర్ గురించే మాట్లాడానని, ఎన్నికలకు ముందు కూడా ఉదండాపూర్ సమస్యలపై పాదయాత్ర చేసానని అనిరుధ్ రెడ్డి గ్రామస్తులకు గుర్తు చేసారు. ముంపు బాధితులకు ఇచ్చే పరిహారం మొత్తాన్ని పెంచాలని గ్రామస్తులు ఎవరూ అడగకున్నా వారి పరిస్థితి గురించి తెలిసి తానే పరిహారాన్ని రూ. 25 లక్షలకు పెంచాలని కోరానని చెప్పారు. అలాగే కుటుంబాలకు పరిమారం ఇవ్వడంలో సింగిల్ ఫ్యామిలీ, జాయింట్ ఫ్యామిలీ అని వేరు చేసి పరిహారాన్ని తక్కువగా ఇవ్వటాన్ని కూడా తాను ప్రశ్నించానన్నారు. ఈ విషయంలో తాను కేవలం నోటి మాటలు మాట్లాడటం లేదని, జిల్లా కలెక్టర్ తో సహా అధికారులందరికీ లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసానని చెప్పారు. తాను అధికారులకు రాసిన లేఖలను ఈ సందర్భంగా ఉదండాపూర్ గ్రామస్తులకు చూపించారు. ఉదండాపూర్ లో ఇదివరకే సర్వే జరిగిందని, ఇప్పుడు జరగబోయేది రీ సర్వే అని, ఇది మూడు రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు. సర్వేకు, రీసర్వే కు తేడా గుర్తించాలన్నారు. ఉదండాపూర్ గ్రామస్తులు అడిగిన కారణంగానే ఈ రీసర్వే జరుగుతోందన్నారు. ఇది వరకు జరిగిన సర్వేలో అన్యాయం జరిగిందని ఎవరు భావిస్తారో వారి ఇళ్లను మళ్లీ కొలుస్తారని, మిగిలిన వాటి జోలికి వెళ్లడం ఉండదని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఒకసారి కొలిచిన చోట మరోసారి కొలిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. తాండాలలో సర్వే పూర్తయి వారికి అవార్డు కూడా పాసైయిందని, అందుకే వారికి సంబంధించిన పరిహారం మొత్తాలు వారి ఖాతాల్లోకి వచ్చాయని ఉదండాపూర్ లో కూడా రీసర్వే పూర్తయి, అవార్డు పాసైతే ఆరు నెలల్లోపు అందరికీ పరిహారం మొత్తాలు వారి ఖాతాల్లోకి వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఉదండాపూర్ రిజర్వాయర్ పనులను నాలుగేళ్లపాటు ఆపేస్తామంటే తానే ఆ పనులను పూర్తి చేయాలని కోరానని తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులు కొనసాగుతాయని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే గ్రామాన్ని ఇళ్లను తరలించకుండా నీళ్లు వదులుతారా? అని గ్రామస్తులను ప్రశ్నించారు. 'మీకు మంచి చేస్తేనే కదా నాకు కూడా మంచి జరుగుతుందని' పేర్కొన్నారు. గ్రామస్తులకు ఇచ్చే పరిహారం మొత్తాన్ని ఖచ్చితంగా పెంచేలా చూస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాలమూరు జిల్లాకు చెందిన వారు కావడంతో ఆయన కూడా దీనికి అనుకూలంగానే ఉన్నారని అనిరుధ్ అభిప్రాయపడ్డారు. అయితే పరిహారాలు పెంచే వ్యవహారం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ఈ విషయంగా నిర్ణయం తీసుకోవడంలో ఏమాత్రం పొరపాట్లు జరిగినా న్యాయ వివాదాలు తలెత్తే అవకాశం ఉండటంతో అన్ని విషయాలను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. తాము అడిగిన ప్రకారంగా పరిహారం మొత్తాలను పెంచి ఇవ్వడానికి అదనంగా రూ. 170 కోట్లు అవసరమౌతాయని అంచనా వేసారని తెలిపారు. ప్రాజెక్టు పనులను చేసే ఇన్ఫ్రా కంపెనీలకు నష్టం వస్తుందంటే వారి అంచనాలను పెంచుతున్నప్పుడు, రైతులకు నష్టం జరుగుతుందంటే పరిహారాన్ని మాత్రం ఎందుకు పెంచరని పేర్కొన్నారు. తాను ఎప్పుడూ ఉదండాపూర్ గ్రామస్తుల పక్షాన్నే ఉంటానని పునరుద్ఘాటించారు. పరిహారం ఖచ్చితంగా పెరుగుతుందన్నారు. ఈ విషయంలో ఉదండాపూర్ గ్రామస్తులకు అన్యాయం జరిగితే వారితో పాటుగా తాను కూడా ధర్నాలో కూర్చుంటానని హామీ ఇచ్చారు. పరిహారం పెంపు విషయంలో తేడా వస్తే సొంత పార్టీతోనైనా కొట్లాడుతానని, తనకు పార్టీ కంటే, తన ఎమ్మెల్యే పదవి కంటే కూడా ఉదండాపూర్ గ్రామస్తులకు న్యాయం జరగడమే ముఖ్యమని స్పష్టీకరించారు.

## డ్రగ్స్ మత్తుతో కుటుంబం నరకం : డిఎస్పి రమణారెడ్డి




**పాలమూరు మేజర్ న్యూస్ :** యువత డ్రగ్స్ బారిన పడడం వల్ల కుటుంబం నరకయాతన అనుభవించే ప్రమాదం ఉందని డిఎస్పి రమణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అటానమస్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం సహకారంతో ఎన్ ఎస్ ఎస్, ఎన్సిసి, జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన" యువతలో డ్రగ్స్ దుర్వినియోగ నివారణ" అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావడం ఆందోళనకరమన్నారు. ఒకసారి మత్తు పదార్థాల కు బానిసయితే మానేయటం కష్టం అన్నారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. పిల్లలకు డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేయరాదని క్లబ్బులు, పబ్బులే డ్రగ్స్ కు ఆవాసాలని పిల్లల ప్రవర్తనను గమనించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఎక్సైజ్ సి.ఐ. వీరారెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల కుటుంబం అందకారమవుతుందని, యువత దు వ్యసనాలకు బానిసలుగా మారుతు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల రహిత సమాజానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ రబియా సుల్తానా,కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్,జిల్లా యువజన క్రీడల అధికారి. శ్రీనివాసులు, నెహ్రూ యువ కేంద్రం అధికారి కోటా నాయక్, వైస్ ప్రిన్సిపాల్స్ పద్మ అనురాధ, అమీనాముంతాజ్ జహాన్, మాదక ద్రవ్య నిరోధక కమిటీ కోఆర్డినేటర్ మధుసూదన్ శర్మ, కమిటీ సభ్యులు డాక్టర్. ఎం. ప్రవీణ్ కుమార్, వెంకటరమణమూర్తి, శ్రీ వాణి, శ్రీనివాసులు, మల్లేష్, మైక్రో బయాలజీ విభాగధిపతి. డాక్టర్. జె. శ్రీదేవి పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవ వేడుకలు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గురువారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా కే. కృష్ణవేణి, డిప్యూటీ కలెక్టర్‌గా వి భరత్, డీఈవోగా ఎస్.చరణ్, డిప్యూటీ ఈవోగా కే రాదా, ఏఎంఓగాఎస్ ప్రభు వరణ్, ఎంఈఓగా ఎస్.రాకేష్, హెడ్మాస్టర్‌గా ఎన్. శ్రావణి మరియు ఇతర విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా తమ తమ విధులను చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుప్పల్లి పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ గుప్తా సందర్శించి స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులను అభినందించారు. మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ టి.నాగరాజు మాట్లాడుతూ సమాజంలో అన్ని వృత్తులలో కెల్లా ఆదర్శ వంతమైన ఉపాధ్యాయ వృత్తి అని భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే గురువులు జాతి నిర్మాతలు అని, విద్యార్థులు భవిష్యత్తులో వివిధ రకాల గౌరవప్రదమైన వృత్తులను స్వీకరించి సమాజ మరియు దేశాభివృద్ధికి వివిధ రంగాలలో అవసరమైన, నాణ్యమైన విద్యార్థులను తయారు చేయాలని కోరుకుంటూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరేశం, వి మోహన్ బాబు, సురేష్ రెడ్డి, ఏ రమేష్, ఎం రమేష్, అలీమ్, గోపాల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి స్టడీ సర్కిల్ నందు జాబ్ మేళా : జిల్లా ఉపాధి కల్పనాధికారి యం.ప్రియాంక

**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో శిక్షణ మరియు ఉపాధి కల్పించుటకు ఈనెల 22 వ తేదీన ఉదయం 11.00 గం. లకు బిసి స్టడీ సర్కిల్ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి యం.ప్రియాంక ప్రకటనలో తెలిపారు. ఇట్టి జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగులు 18 నుండి 35 సం%××% రాల వయస్సు ఉండి విద్యార్హత ఎస్ ఎస్ సి, ఇంటర్, ఐటిఐ ఎలక్ట్రీషియన్ డిప్లమా, ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండవలెనన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ అనతంరం హైదరాబాద్, కర్నూల్, గద్వాల్ జిల్లాల నందు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రథం ఫౌండేషన్ గద్వాల నందు(ఫోర్ వీలర్, హెూటల్ మేనేజ్మెంట్, నర్సింగ్, డేటా ఎంట్రీ, షోరూం హెూస్ట్)లతో పాటు నవభారత్ ఫర్టిలైజర్స్ (మార్కెటింగ్)లో అబ్బాయిలకు మాత్రమే మరియు ఎల్ %ఒ% టి కంపెనీ(మైక్రో ఫైనాన్స్ మార్కెటింగ్), కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించబడునని ఆమె తెలిపారు. ఇతర వివరములకు సెల్ నెంబర్ 9948570242, 6303430789 సంప్రదించగలరని ఆమె తెలిపారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### - కోటకొండ, గార్లపాడు, కాను కుర్తి మండలాల ఏర్పాటు చేయాలి - బిసి జాగృతి సేన డిమాండ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన బీసీ జాగృతి సేన సమావేశంలో నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య మాట్లాడుతూ నారాయణపేట మండలంలోని మూడు గ్రామపంచా యతీలను కోటకొండ, గార్లపాడు, కానుకుర్తి మండలా లుగా ప్రకటిస్తానని 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో నారాయణపేటజిల్లా నడి ఒడ్డున మినీ స్టేడియంలో ముఖ్యమంత్రి ప్రభుత్వం ఏర్పడిన వెంబడే మండలాలుగా ప్రకటిస్తానని మాట ఇచ్చాడు. రోజులు గడుస్తున్న ఇంతవరకు సిఎం నోట మూడు మండలాల ప్రస్తావని వినిపించలేదు. మూడు గ్రామాలకు సంబంధించిన ప్రజలు చుట్టుపక్కల ప్రజలు రేపు ముఖ్యమంత్రి నారాయణపేట జిల్లా మెడికల్ కాలేజ్ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న సందర్భంలో మూడు గ్రామాల ప్రజలు మండలాలుగా ప్రకటిస్తారని ఆశతో ఉన్నారు. కాబట్టి ఇచ్చిన మాట ప్రకారం స్థానిక ఎన్నికలలోపు మూడు గ్రామపంచాయతీలను మండలాలుగా ప్రకటించాలని అలాగే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి సత్వరమే ప్రాజెక్టు పూర్తి చేసి ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులకు సాగునీరు, తాగునీరు అందించాలని ముఖ్యమంత్రిని బీసీ జాగృతి సేన తరపున కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో నారాయణపేట మండల అధ్యక్షులు నాని, ఆంజనేయులు, కనకప్ప తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో బీజేపీ ధర్నా



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వము రైతులకు ఇచ్చిన హామీలను అసంపూర్తిగా అమలుపరుస్తున్న తీరుకు నిరసనగా గురువారం అడ్డాకుల మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర మండల బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రైతులకు రూ. రెండు లక్షలలోపు రుణమాఫీ సక్రమంగా అమలు చేయలేదని, ప్రజా పాలనలోని గ్యారంటీలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఎవరికి ఇవ్వకుండా, దరఖాస్తులు మాత్రం మళ్లీ మళ్లీ తీసుకుంటూప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ, రైతు భరోసా హామీలను వెంటనే సంపూర్ణంగా నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ విస్తరణ అధికారి కి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి గట్టు మల్లేష్, మండల బీజేపీ అధ్యక్షుడు రమేష్, చెన్న గౌడ్, పిల్లి సూర్యనారాయణ, కోడూరు కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీను భాస్కర్, బుచ్చన్న యాదవ్, రాజేందర్ (రిటైర్డ్ ఆర్టీసీ), శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి అస్తవ్యస్తం.. స్వంత నిధులతో మరమ్మతులు



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** మండలంలోని రాచాల పల్లి–మాధారం మట్టి రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. బస్సులు రాక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బీటీ రోడ్డు మంజూరు అయిన టెండర్లు దశ మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. దాంతో ప్రయాణికులు మాధారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి దృష్టికి తీసుకువెల్లగా నేనున్నానంటూ భరోసా కల్పించి రోడ్డు మరమ్మతులు తన స్వంత నిధులతో చేపట్టారు. ఆయా గ్రామస్తులు మాట్లాడు తూ నాయకులు అంటే ఇలా ఉండాలి అడిగిన వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి బస్సుల రవాణా సౌకర్యం కల్పించడంలో ముందుకు వచ్చినందుకు ఆయా గ్రామాల పరిధిలోని ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఈ రోడ్డును బీ టీ రోడ్డుగా మార్చడానికి నిధులు మంజూరు చేయించారు. అవి టెండరు దశలో ఉంది. కావున అప్పటివరకు రవాణా సౌకర్యం మెరుగు పరచడానికి తనవంతు కృషి చేశానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# విద్యార్థుల ఆహార భద్రత పై ప్రత్యేక దృష్టి సారించాలి

### - రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి - జడ్చర్ల భూత్పూర్ మండలాల్లో పర్యటించిన ఫుడ్ కమిషన్





**జడ్చర్ల మేజర్ న్యూస్ :** విద్యార్థుల ఆహార భద్రతపై అధికారులు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించాలని, భోజన నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఫుడ్ కమిషన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి ,ఆనంద్ లు ముందుగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం తాటి కొండ గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను,అమిస్తాపూర్‌లో మహాత్మా జ్యోతి బా పూలే బి.సి బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. వంట గది,స్టోర్ రూంను పరిశీలించారు. జడ్చర్ల మండలం లోని మాచారం గ్రామంలో రేషన్ షాపును, అంగన్ వాడి కేంద్రం ను సందర్శించారు. భూత్పూర్ మండలం తాటి కొండ గ్రామంలో జడ్.పి.ఉన్నత పాఠశాలలో వంటగది, వంటకు నియోగించే బియ్యంతో పాటు నిత్యవసర సరుకులైన ఉప్పు, పప్పు, నూనె, అల్లం, పసుపు ను పరిశీలించారు. నిత్యావసర సరుకులు నాణ్యమైనవి ఉండాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు.వంట గదిని పరిశుభ్రత గా ఉంచాలని ఆదేశించారు. వంటకు ఉపయోగించే అల్లం, వెల్లుల్లిను కొనుగోలు చేయకుండా తయారు చేసుకోవాలని సూచించారు. బియ్యంను ఎప్పటి కప్పుడు రాళ్ళు లేకుండా శుభ్రం చేయాలని అన్నారు.కారం,ఉప్పు డబ్బాలు పాతవి తొలగించి కొత్తవి కొనుగోలు చేయాలని సూచించారు.10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడి ఆహార నాణ్యత గురించి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా లేదా అని విద్యార్థులను వారు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని ఉపాధ్యాయులు తిని రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని హెచ్‌ఎం ను ఆదేశించారు. నీళ్ల ట్యాంకును క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం ఆప్ లో నమోదు చేస్తున్న విధానం పరిశీలించారు. పాఠశాలలో డిజిటల్ బోర్డు గురించి తెలుసుకున్నారు.ఫుడ్ సేఫ్టీ గురించి అవగాహన కలిగించేందుకు పాఠశాలలో డిజిటల్ బోర్డు ద్వారా ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకుంటామని ఫుడ్ కమిషన్ చైర్మన్ అన్నారు. విద్యార్తునిలలో హిమోగ్లోబిన్ స్థాయిలను అడిగి తెలుసుకున్నారు.ముగ్గురు విద్యార్తినిలకు నిర్దేశించిన స్థాయి కంటే తక్కువ ఉండడం తెలుసుకున్న సభ్యులు వారి ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని సూచించారు.భూత్పూర్ మండలం ఆమిస్తాపూర్‌లో మహాత్మా జ్యోతి బా పూలే బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు.అక్కడ వంట గది, స్టోర్ రూం పరిశీలించారు.మెనూ ఆహార నాణ్యత పై తెలుసుకున్నారు జడ్చర్ల మండలం మాచారం గ్రామంలో చౌక ధరల దుకాణాన్ని సందర్శించారు.కార్డ్ దారులకు రేషన్ సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు.అంత్యోదయ అన్న యోజన కార్డుదారులకు 36 మందికి ప్రతి నెల చక్కెర సరఫరా చేయక పోవడం తెలుసుకుని, డీలర్‌ను చక్కెరకు డి.డి.కట్టి ప్రతినెల కార్డ్ ధారునికి సరఫరా చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో గర్భిణీలకు ఆహారాన్ని ఇంటికి పంపించవద్దని, తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో నే గర్భిణీలు భోజనం చేసి వెళ్లేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు. కేంద్రంలో ఒకరిద్దరు పిల్లల బరువును పరిశీలించారు.. కేంద్రానికి పాలు గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీ గురించి తెలుసుకున్నారు. గుడ్లు తక్కువ సైజులో సరఫరా చేయడం గమనించి కాంట్రాక్టర్‌కు బిల్లులు నిలిపి వేయాలని సూచించారు. సిడిపివోలు క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి కేంద్రాల పనితీరును, పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీరి వెంట డిఆర్‌డిఓ నర్సింహులు,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా పి సరఫరాల అధికారి వెంకటేష్ మహిళా శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం జిల్లా బి.సి. సంక్షేమ అధికారిణి ఇందిరా, తదితరులు ఉన్నారు జిల్లాకు చేరుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస రెడ్డి,సభ్యులు గోవర్ధన్ రెడ్డి,ఆనంద్ లకు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు జడ్చర్లలో స్వాగతం పలికారు.జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కమిషన్ చైర్మన్,సభ్యులను కలిశారు.

## శ్రీశ్రీశ్రీ శివాంజనేయ స్వామి జాతర గోడపత్రిక విడుదల చేసిన మాజీ మంత్రి డా సి.లక్ష్మారెడ్డి



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మిడ్జిల్ మండల పరిధి వేముల గ్రామంలో పిబ్రవరి నెల 26వ తేదిన మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా అంగరంగ ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ శివాంజనేయ స్వామి 29వ వార్షికోత్సవ గోడ పత్రిక మాజీ మంత్రివర్యులు,బి.ఆర్.యస్ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు డా,సి.లక్ష్మారెడ్డి చే విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ,మండల, గ్రామ, ముఖ్య నాయకులు, మాజీ జిల్లా పరిషత్ వైస్ ప్రెసిడెంట్ కోడ్గల్ యాదయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్,మాజీ మూడా డైరెక్టర్స్ శ్రీకాంత్, ఇతియాజ్, మాజీ ఎంపీపీ బరిగేల సుదర్శన్, మాజీ జడ్పీటీసీ శశిరేఖాబాలు, జగన్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్,నారాయణ్ రెడ్డి, వీరా రెడ్డి,పట్నం బంగారు, భీమ్ రాజ్,నవీన్ చారి, లింగం గౌడ్, ఆంజనేయులు, దేవి రెడ్డి రాంరెడ్డి మాలే శ్రీనివాస్ గౌడ్, నరసింహ, భాస్కర్ చారి, అయ్యప్ప రెడ్డి, శేఖర్ గౌడ్, నరేష్, శ్రీను, శేఖర్, నాని, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మినీ లారీ ట్రక్ యూనియన్ ప్రెసిడెంట్ గా సయ్యద్ బాల్మీయా ఎన్నిక





**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన సయ్యద్ బాల్మియా 15 సంవత్సరాల క్రితం బతుకుదెరువు కనీ హైదరాబాద్ పోయాడు మొదటిగా ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేసిన అతను ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ మినీ లారీ యూనియన్ ప్రెసిడెంట్ గా 616 ఓట్లతో ఘనవిజయం సాధించాడు. సయ్యద్ బాల్మీయా మినీ లారీ టక్ యూనియన్ తరపున ఎన్నో ధర్నాలలో పాల్గొని తన యూనియన్ కు ఏ ఆపద వచ్చినా ముందుండి పోరాడే వ్యక్తి ప్రశ్నించే తత్వం ఉన్న బాల్మీ అను సరైన వ్యక్తి గా లారీ యూనియన్ అసోసియేషన్ మెంబర్లు పట్టం కట్టారు. బల్మియా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంతటి ఘన విజయం సాధించడానికి ఓటు వేసిన ప్రతి ఒక్క లారీ ఓనర్ కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు.యూనియన్ లో ఎవరికైనా ఆపద వచ్చినా ఏదైనా సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే పెద్దల సహకారంతో రాజకీయ నాయకుల సహకారంతో సమస్యలు పరిష్కరించడానికి ముందుండి పోరాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, వీరేష్, నిరంజన్, జాంగిర్, శంకర్, శేరాబై, మౌలాలి, లతీఫ్, కొండల్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గురువారం సాయంత్రం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి అనంతరం స్వామివారి శేష వస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు వై సత్య రెడ్డి, వై రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, నరేందర్, నారాయణ, తిమ్మ రాజు, ఎలుక వెంకటన్న, సవారన్న, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మహత్య చేసుకున్న సిరిపురం యాదయ్య వర్ధంతి



**అచ్చంపేట మేనేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం మలిదశ ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని పెట్రోల్ పోసుకొని ఆత్మహుతి చేసుకున్న పద్మశాలి ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య 15 వ వర్ధంతి సందర్భంగా గురువారం అచ్చంపేట పట్టణంలో పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో యాదయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీశైలం కు పాదయాత్రగా వెళుతున్న శివ స్వాములకు శ్రీ భక్త మార్కండేయ శివాలయ ఆవరణలో ఫలదానం, త్రాగునీరు, ఏర్పాటుచేశారు. అలాగే భవాని హాస్పిటల్ డాక్టర్ ప్రశాంత్ పాల్గొని స్వాములకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దాసుపత్రి శకుంతల, యువజనసంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, శివాలయ కమిటి అధ్యక్షులు వనం పర్వతాలు, కౌన్సిలర్ గౌరి శంకర్, గంజి రమేష్, వనం గీత, జంగమ్మ, కల్యాణి, నిర్మల, రాజేశ్వరి, పద్మ, బాలమణి, శ్రీదేవి, శ్రావణి లు పాల్గొన్నారు.

## ఘనంగా"గౌస్ ఏ పాక్ దర్గా"ఉత్సవాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామ శివారులో గల గౌస్ ఏ పాక్ దర్గా ఉత్సవాలు గురువారం దర్గా వ్యవస్థాపక వంశస్థులు ఎండి అజ్మీర్ షరీఫ్ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా హాజరై ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా"గౌస్ ఏ పాక్ దర్గాకు"ఎండి అజ్మీర్ షరీఫ్ మొక్కులు తీర్చుకొని,ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో రియాజ్ షరీఫ్,మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ము,కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజార్ అలీ,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొల్లూరు ఖాజామైనుద్దీన్,తెలంగాణ మత్స్యశాఖ సెక్రెటరీ కోట్ల రాజేష్,గౌస్ మియా, రఘువీర్, కారుకొండ ఖాజ తదితరులు పాల్గొని,గౌస్ ఏ పాక్ దర్గాకు పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు.

## వెంకటయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బక్క గాంధీ



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అచ్చుతాపురం గ్రామంలో మంగనూరు వెంకటయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బిజెపి ఇంచార్జ్ బక్క గాంధీ వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ అధ్యక్షులు చెవ్వ సాయిలు సురేంద్ర ఆచారి రాములు వెంకటయ్య మధు ఆటో పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఏదుల మండల కేంద్రం పందెం అలివేలమ్మ సుఖేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు గురువారము తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నూతన స్వగృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏదుల మండల కేంద్రంలో శ్రీ ఎర్రగట్టు వీరాంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఆలయ చైర్మన్, అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పటేల్ రమేష్ రెడ్డి కి ఘనంగా శాలువతో సన్మానించారు. వీరితో పాటు ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు ఉన్నారు.

# ఎల్ఐసి ఉద్యోగస్తులు విధులు బహిష్కరించి సమ్మె




**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఒక కాల్ ఇవ్వడం జరిగింది. ఒకటి భారతీయ జీవిత బీమా సంస్థలో క్లాస్ త్రి ఫోర్ ఉద్యోగాల ఖాళీల భర్తీ కొరకై వెంటనే రిక్రూట్మెంట్ చేపట్టాలని, అదేవిధంగా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) సంఘానికి గుర్తింపు ఇవ్వాలని రెండు డిమాండ్లతో ఎల్ఐసిలోని ఉద్యోగస్తులు అందరూ ఒక గంట పాటు విధులు బహిష్కరించి సమ్మె నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో గద్వాల బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన సీఈవో పేరిట దేశంలోని అన్ని శాఖలలోనూ, అన్ని కార్యాలయాల లోనూ వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ, యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన కనబడలేదు. ఈ నేపథ్యంలో గద్వాల ఎల్ఐసి ఉద్యోగులు సమ్మెలో పాల్గొని నినాదాలు చేశారు. భారతదేశంలో ఉన్నటువంటి ఎల్ఐసి లోని 8 జోనల్ ఆఫీసుల ముందు, 113 డివిజనల్ ఆఫీసులో ముందు, 2048 బ్రాంచ్ ఆఫీస్ లో ముందు వన్ అవర్ వాక్ అవుట్ స్ట్రైక్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో 100% క్లాస్ త్రీ క్లాస్ ఫోర్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా 2012 నుండి ఇప్పటిదాకా క్లాస్ త్రీ క్లాస్ ఫోర్ ఉద్యోగుల నియామకాలు లేవు. అంతేకాకుండా 2017 నుండి 2024 మధ్యకాలంలో 15వేల మంది ఉద్యోగులు పదవి విరమణ పొందినారు. ముందు ముందు ఇంకో నాలుగు ఐదు సంవత్సరాలలో మిగిలినటువంటి ఉద్యోగులలో 50% ఉద్యోగస్తులు పదవి విరమణ పొందుతున్నారు అప్పటికి ఎల్ఐసి లో క్లాసిక్లాస్ఫోర్ ఉద్యోగులు 25 వేల నుండి 30 వేల మధ్యలో ఉద్యోగులు మిగులుతారు. భారతదేశమంతటా ఎల్ఐసి పాలసీదారులు దాదాపుగా 42 కోట్ల పాలసీదారులు ఉన్నారు ఈ 42 కోట్ల పాలసీదారులకు సర్వీస్ చేయడానికి 30 వేల మంది ఉద్యోగస్తులు మాత్రమే మిగులుతారు ఏ రకంగా సర్వీసు చేయగలరు పదవిలో ఉన్నటువంటి అధిక ఒత్తిడి వల్ల మానసికంగా కృంగి పోతారు కాబట్టి తక్షణమే మేనేజ్మెంట్ క్లాస్ త్రీ మరియు క్లాస్ ఫోరనియామకాలు జరపాలని బంగి రంగారావు మాట్లాడడం జరిగింది. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్కు గుర్తింపు లేకపోవడం వల్ల బైపాక్షిక చర్చలు అధికారికంగా జరగట్లేదు. వేతన సవరణ వంటి ఆర్థిక ప్రయోజనాలను ఏఐఐఈఏ నేర్పుతో, ఓర్పుతో అత్యధికంగా సాధిస్తున్న సంస్థకు సంబంధించిన విషయాలను సహాయతుకంగా చర్చించడానికి యజమాన్యం వెనుకాడుతుంది. చర్చలో ఎవరు పాల్గొనాల్లో కూడా ముందస్తు షరతులు పెడుతుంది. ఇది పారిశ్రామిక ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిది. ఈ సంవత్సరము జనవరి 20వ తారీకున ఎల్ఐసి సంస్థ అభివృద్ధి లక్ష్యంగా (యంఏడి) మిలీనియం డే సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా ఏ ఐ ఐ ఈ ఏ యూనిట్ల చొరవ తీసుకోవడం వల్లే ఆరు లక్షల పాలసీలు మరియు పదకొండు వందల కోట్ల రూపాయల పైబడి ప్రీమియంను ఎల్ఐసి సంస్థ సేకరించగలిగింది. అదే ఏఐఐఈఏ కన్నెర్ర చేస్తే ఎలా ఉంటుందో ఒక గంట జరిగే సమ్మె టీజర్ లాంటిది మాత్రమే. ఏఐఐఈఏ చాలా పద్ధతి గల సంఘం. కొన్ని సంఘాలు కోపంతో పోరాడుతాయి లేకపోతే బాల ప్రదర్శన చేయడానికి పోరాడుతాయి కానీ ఏఐఐఈఏ అలా కాదు చాలా శ్రద్ధగా పోరాటం చేస్తుంది. ఏదో ఒక గోడ కదుతున్నట్లు ఒక గులాబీ మొక్కకు అంటూ కదుతున్నట్లు చాలా జాగ్రత్తగా పద్ధతిగా పోరాడుతుంది అని భంగి రంగారావు తెలియజేశారు. అటు ఎల్ఐసి సంస్థ ప్రయోజనాలు ఇటు ఉద్యోగుల బాగోగులు రెండు కండ్లుగా సమానంగా చూసే సంఘం భారతదేశంలో ఏదైనా ఉంది అంటే అది ఏకైక ఏఐఐఈఏ సంగం అట్టి సంఘానికి గుర్తింపు ఇవ్వాలని మేనేజ్మెంట్ను కోరినారు. 1996 ఎల్ఐసి సంస్థలో నియామకము నోటిఫికేషన్ (హైదరాబాద్ మరియు సికింద్రాబాద్) ప్రకారం ఎల్ఐసి లో జాయిన్ అయిన ఉద్యోగస్తులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఎంఎస్ నెంబర్ 57 తక్షణమే అమలు చేసి 1995 పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ఇప్పటికీ అనేక దఫాలుగా యజమాన్యం ను డిమాండ్ చేయడం జరిగింది కానీ కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లో మేనేజ్మెంట్ నడుస్తూ వస్తుంది కాబట్టి మేనేజ్మెంట్ తక్షణమే ఓల్డ్ పెన్షన్స్ కీమును తీసుకురావాలని రంగారావు కోరినారు. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే ముందు ముందు ఏ ఐ ఐ ఈ ఏ ఇచ్చేటువంటి పిలుపుతో ధర్నాలకు వెళ్లడానికి కూడా వెనకాడమని మేనేజ్మెంట్ కు తెలియజేస్తున్నాం. కార్యక్రమంలో బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి పంగి రంగారావు, ప్రెసిడెంట్ సూరజ్, పద్మావతి, రంగయ్య, చంద్రశేఖర్, నర్సింగ్, రాఘవేంద్ర, మల్లికార్జున్, సుదర్శన్, శివశంకర్, కృష్ణ చైతన్య , శైలేష్ , లక్ష్మీకాంత్ , ప్రవీణ్, అమరేందర్ పాల్గొనడం జరిగింది

# బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి

**- కమిషనర్ అనుమతి లేకుండా ప్రభుత్వ నిధులను కాజేసిన ఘనాపాటి**

**- పిల్లల పైసలు సైతం పీక్కుతింటున్న పిశాచి - రేపటిలోగా సస్పెండ్ చేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం**

**- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అనేక అవినీతి అక్రమాలకు పాల్పడటమే కాకుండా ప్రభుత్వ నిధులను కాజేసిన వనపర్తి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుని కలిసి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీ కార్పోరేషన్ కమిషనర్ అప్రూవల్ లేకుండా దాదాపు 16 లక్షల రూపాయలు తన డ్రైవర్, అటెండర్ల పేరు మీద చెక్కు రాసి డ్రా చేశారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. బీసీ కార్పోరేషన్లో జమ అయిన నిధులు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న బీసీలకు ఇవ్వాలని, ఏదైనా ఖర్చు చేయాలంటే తప్పనిసరిగా కమిషనర్ అనుమతి ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికి అవేమీ పట్టించుకోకుండా తన స్వంతానికి వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆతనిపై అనేక ఆరోపణలు వచ్చినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ వచ్చారని, దీంతో ఆదికారి ఆగడాలు మరీ ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాగర్కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్నప్పుడు హాస్టల్ విద్యార్థులకు అన్యాయం చేశాడని ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారని, ఈ కేసు పెండింగ్లో ఉండగా వనపర్తి జిల్లాకు అసిస్టెంట్ జిల్లా అధికారిగా బదిలీ చేయడమే కాకుండా ఇంచార్జి బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారిగా మరియు ట్రైబల్ వెల్ఫేర్ ఇంచార్జ్ జిల్లా అధికారిగా నియమించడం జరిగిందన్నారు. అంతేకాకుండా డబ్బులు తీసుకుని దాదాపు ఆరుగురుకి అవుట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగాలు కల్పించాడని ఆరోపణలు ఉన్నాయన్నారు. హాస్టళ్లలో పనిచేసే ఐదుగురు ఉద్యోగులను తన స్వంత అవసరాలకు ఉపయోగించుకోవడమే గాక, ఒకరి బదులు మరొకరిని డ్యూటి చేయిస్తున్నాడన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే మెస్ బిల్లులో ప్రతి విద్యార్థి నుంచి ప్రతినెల 50 రూపాయలు ఇవ్వాలని హాస్టల్ వార్డెన్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని తమ దృష్టికి వచ్చిందన్నారు. విద్యార్థుల కడుపు కొట్టే అధికారులను ఉపేక్షించేది లేదని, జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే అతనిని సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్ కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్,దేవర శివ, చెలిమిల్ల రామన్ గౌడ్, కిరణ్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయపు పన్ను ఎగవేత దారులను కట్టడి చేసేందుకు బ్యాంకుల్లో అధిక మొత్తంలో లావాదేవీలు చేసే వారిని గుర్తించండి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆదాయపు పన్ను ఎగవేత దారులను కట్టడి చేయడం కోసం అధిక మొత్తంలో చేసే లావాదేవీలను గుర్తిండం కీలకమని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో తహసిల్దార్లకు అందరికీ అధిక మొత్తంలో జరిగే లావాదేవీలను గుర్తించి రిపోర్ట్ చేసేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పన్ను ఎగవేత దారులను కట్టడి చేయడం కోసం అధిక మొత్తంలో చేసే లావాదేవీలను గుర్తిండం కీలకమని చెప్పారు. అందులో భాగంగా సిసిఎల్ఏ సూచన మేరకు తహసిల్దార్లు స్పెసిఫైడ్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్స్ ను రిపోర్టు చేయడంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇందులో భాగంగా రూ.30 లక్షల పైన జరిగిన లావాదేవీలను గుర్తించి ఆదాయ పన్ను శాఖకు రిపోర్టు చేయవలసి ఉంటుందని చెప్పారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోర్ బంజార ప్రతి ఒక బిడ్డ భక్తి భావాన్ని కలిగి ఉండాలి...

● యాడీ బాపుగాట్ పవిత్ర క్షేత్రంగా విరజిల్లుతుంది

● భక్తులకు తాగునీటి కోసం కొత్త బోరు ఏర్పాటు చేస్తా

● తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ విఠల్ నాయక్



పెద్దేముల్ మండల కందనెల్లితండా యాడీ బాపు గుట్ట పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న విఠల్‌నాయక్.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 20):గోర్ బంజార ప్రతి బిడ్డ భక్తి భావాన్ని కలిగి ఉండాలని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విఠల్ నాయక్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కందనెల్లితండా సమీపంలోని యాడీ బాపు గుట్టపై జాగో బంజార సమాజ్ వ్యవస్థాపకులు సురేందర్‌నాయక్, ఆయన సతీమణి రమావత్ శాంతిదే విలు యాడీ బాపుగడ్ దేవస్థాన అధ్యాత్మిక కేంద్రాన్ని రూపకల్పన చేశారు. ప్రస్తుతం అక్కడ సేవాలా మహరాజ్, మరియమ్మ దేవాలయాలను నిర్మించారు.ప్రతి ఏటా యాడీ బాపుగాట్ పై బంజారాల అధ్యాత్మిక వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విఠల్‌నాయక్ , జాగో బంజార సమాజ్ వ్యవస్థాపకులు సురేందర్‌నాయక్‌లు మాట్లాడుతూ గోర్ బంజార ప్రతి బిడ్డ భక్తి భావాన్ని కలిగి ఉండాలని ,గోమాతను ప్రేమిస్తూ పూజించాలని సూచించారు.యాడీ బాపుగాట్ పై త్వరలో భక్తులకు తాగునీటి వసతి కోసం కొత్త బోరు వెయిస్తానని విఠల్‌నాయక్ హమి ఇచ్చారు.యాడీ బాపుగాడ్ సెవాగాడ్ మాదిరిగ ఓ పెద్ద పుణ్యక్షేత్రంగా వెలుస్తుందన్నారు. సురేందర్‌నాయక్ మాట్లాడుతూ సుమారు రూ. 2 కోట్ల రుపాయల అంచనాలతో శివాలయం, జగదాంబ మాత దేవాలయం , ఎల్లమ్మ తల్లి మందిరాలతో పాటు భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తాను రూ.40లక్షలు సోంత ఖుర్చు, రూ.కోటి 60 లక్షలు విరాలాలు , భక్తులు దాతల దగ్గర చందాలు సేకరించడం ఇక్కడ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తాను డబ్బు సంపాదన కోసం చేయడం లేదని, దేవుని శక్తి తనకు కలిగించడంతో ఇక్కడ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. యాడీ బాపు గిడ్ పై దైవ శక్తి, తపోశక్తి, సంతుల శక్తి, సాదుల శక్తి ఏర్పాటు చేయడంతో పాటు ఇక్కడ గోప్ప మహిమ గల్ల శక్తి ఇక్కడ ఉందన్నారు. భవిష్యత్తులో భావి తరాలకు ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాగో బంజార సమాజ్ వ్యవస్థాపకులు రమావత్ శాంతిదే వి , గిరిజన జాగో బంజార కన్వినర్ పాండు నాయక్ ,తాండూరు విద్యుత్ ఏడీ శంకర్‌నాయక్, పెద్దేముల్ మండల మాజీ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్, మదనంతపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మన్‌నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు దేవిలిబాయి తో పాటు పలు గ్రామాల గిరిజన భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు. అనంతరం భక్తులకు అన్నధాన కార్యక్రమం చేశారు.



భక్తులకు భోజనాలు పెడుతున్న అన్నధాతలు.

# శ్రీశైలం బ్రహ్మోత్సవాల్లో రోజుకు పది వేల మందికి అన్నదానం

● దాత శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో సాగుతున్న అన్నదానం

● యాదవ్‌ను సన్మానించిన విశ్వం పంతులు, మరియు, మిత్రులు

● అభినందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర్ రెడ్డి

● మరో రెండు రోజుల పాటు అన్నదానం



అన్నదానం చేస్తున్న యాదవ్

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 20)ః వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, మరియు సాయి పుత్ర హోమ్స్ డెవలపర్స్ అధినేత ఐన శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీశైలం పుణ్యక్షేత్రంలోని బ్రహ్మోత్సవాల్లో పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని సాగిస్తున్నారు. ఈ అన్నదానకార్యక్రమం ఈ నెల 19వ తేదీన ప్రారంభించారు మొత్తం నాలుగు రోజుల పాటు అంటే రేపు శనివారం వరకు కొనసాగించనున్నారు. అన్నాదాన కార్యక్రమం రెండవ రోజైన గురువారం నాడు పెద్ద ఎత్తున చేపట్టారు. ప్రతి రోజు సుమారుగా ఎనిమిది వేల నుండి పది వేల మంది శివ భక్తులకు. ఇతరులకు అన్నదానం చేస్తున్నారు. శ్రీశైలం లోని శివ భక్తుల సేవలో ఈ కార్యక్రమం ను సాగిస్తున్నారు. వికారాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ వస్తు జ్యోతిస్కులు విశ్వం పంతులు బృందం, శ్రీశైలం దేవాలయం అర్చకులు గంగాధర్ పంతులుతో పాటు తాండూరు కు చెందిన శంకర్ స్నేహితుల బృందం, చెంగోల్ గ్రామ యువకులు, శివ స్వాముల, తో డబాటు తో అన్నదానం చేస్తున్నట్టు శంకర్ యాదవ్ పేర్కొన్నారు శంకర్ యాదవ్ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని కలిశారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే శంకర్ యాదవ్ చేస్తున్న సేవలను కొనియాడారు గత ఎనిమిది ఏళ్లుగా శ్రీశైలం లొ అన్నదానం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్నదానం కార్యక్రమాన్నిముున్ముందు కూడా కోన సాగిస్తా అని శంకర్ యాదవ్ పేర్కొన్నారు. సేవ కార్యక్రమాలు చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని శంకర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలా బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్, మాజీ ఎంపీపీ రాములు యాదవ్, యాదవ్ మిత్రులు సీనియర్ జర్నలిస్ట్ వేణు గోపాల్ రెడ్డి, వినోద్, మనోహర్ యాదవ్, శంకర్ యాదవ్ తండ్రి హనుమయ్య, కుమారుడు అభినవ్ సాయి, మిత్రులు బంటు మల్లప్ప, అరవింద్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ను సన్మానం చేస్తున్న దృశ్యం

# జిల్లాలో ప్రత్యేక అనారోగ్య వ్యాధుల స్క్రీనింగ్ డ్రైవ్ ప్రారంభం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి ప్రత్యేక అనారోగ్య వ్యాధుల స్క్రీనింగ్ డ్రైవ్ ను ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం ప్రారంభించారు. ఈ డ్రైవ్ ఈనెల ఫిబ్రవరి 20 నుండి వచ్చే నెల మార్చి 31 వరకు జిల్లా వ్యాప్తంగా కొనసాగనుంది.స్క్రీనింగ్ పనితీరును సమీక్షిస్తూ డా. ఉమా గౌరి, సూపర్వైజర్లు, సహాయక నర్సు మిడ్వైఫ్‌లు, ఆశా కార్యకర్తలు స్క్రీనింగ్ శాతం పెంచాలని సూచించారు. అలాగే, పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా చేసేందుకు ప్రతి రోజు ప్రామాణిక రూపంలో నివేదికను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు సమర్పించాల్సిందిగా ఆమె ఆదేశించారు. ఈ నివేదిక బస్తీ దవాఖాన, పల్లె దవాఖాన, ఉప కేంద్రాల నుండి సమగ్ర డేటాను సేకరించి సమీకరించాల్సి ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్. సీ. ఉమా గౌరీ స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక స్క్రీనింగ్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే లక్ష్యం అని ఆమె తెలిపారు.



# రమాబాయి అంబేడ్కర్ కమిటీ ఎన్నిక

కొడంగల్, ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో రమాబాయి అంబేడ్కర్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు ఆధ్వర్యంలోగురువారం కమిటీ అధ్యక్షురాలిగా మల్లమ్మ, ఉపాధ్యక్షురాలిగా భారతి, శిరీష, కృ ష్ణవేణి, ప్రధాన కార్యదర్శిగా వెంకటమ్మ, కార్యదర్శిగా యు.అంజమ్మ, డి.అంజమ్మ, కోషాధికారిగా డి.సరస్వతి, యు.అమృతమ్మ, కల్చరల్ కార్యదర్శులుగా శోభ, సావిత్రి, సలహాదారులుగా ఆశమ్మ, నర్సమ్మ, పద్మమ్మ, శాంతమ్మ, అంజిలమ్మ, లక్ష్మీలను ఎన్నుకున్నారు.

# ఘనంగా అంకిత సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ డానియల్ జన్మదిన శుభాకాంక్షలు...

● కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్



జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ సంస్థ ప్రతినిధులు.

పరిగి,మేజర్ న్యూస్. (ఫిబ్రవరి 20)ః అంకిత స్వచ్ఛంద సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ డానియల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ జన్మదిన వేడుకలకు హాజరై కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హైదారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్లు రాకేష్, బ్రహ్మం, ప్రవీణ్, సంస్థ ప్రతినిధులు విద్యాసాగర్, మోబినా, జ్యోతిక, ప్రశాంత్, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల భద్రతకు పిపి కిట్లు – కమిషనర్ వీరారెడ్డి



కార్మికులకు పిపి కిట్లు అందించిన కమిషనర్ వీరారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 20) : పారిశుధ్య కార్మికులకు భద్రతతో పాటు గౌరవాన్ని అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం నమస్తే కార్యక్రమం చేపట్టిందని పోచారం మున్సిపాలిటీ కమిషనర్ వీరారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయం ఆవరణలో గురువారం పారిశుధ్య కార్మికులకు నమస్తే కార్యక్రమంలో భాగంగా పిపి కిట్‌లను అందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ మున్సిపాలిటీ సాదనలో కార్మికుల కృషి ఎనలేనిదని, ఇలాంటి కార్మికులకు భద్రత కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ కార్యక్రమం ద్వారా అందిస్తున్న పిపి కిట్లు ఎంతో ఉపయోగ పడుతాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్‌ఫెక్టర్ వాణి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సాయి తేజ, సూపర్వైజర్ నర్సింగ్, మున్సిపల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలి

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 20 (మేజర్‌న్యూస్): పోలెపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగే ప్రధాన ఘట్టం సిడె కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారని బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్, ఆవుటి శేఖర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం సీఎం రేవంత్‌రెడ్డి పోలెపల్లి ఎల్లమ్మ దర్శనానికి రానుండటంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సీఎం రేవంత్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఎల్లమ్మ దర్శనంతో సీఎం రేవంత్‌రెడ్డి నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు బయలుదేరి వెళ్లనున్నట్లు వారు తెలిపారు.

## రైతులు పండించిన ప్రతి గింజను మార్కెట్లోనే విక్రయించాలి

### - మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతులు పండించిన ప్రతి గింజను మార్కెట్లోనే విక్రయించాలని మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్ అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ గరిష్ట ధర 7307, మధ్యంతర ధర 6300, కనిష్ట ధర 4131, అదేవిధంగా కందులు గరిష్ట ధర 6269, మధ్యంతర ధర 6188, కనిష్ఠ ధర 6138 ధర పలికింది. మార్కెట్ యార్డులో 246 మంది రైతులు 2216 క్వింటాల వేరుశనగ, రెండు క్వింటాల 50 కేజీల కందులు విక్రయించారు, మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో రైతులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు, త్రాగునీటి సదుపాయం కల్పించారు, ఈ సందర్భంగా చైర్మన్ రైతులతో కలిసి సంపత్తి భోజనం చేశారు, అనంతరం చైర్మన్ మాట్లాడుతూ దళారులచేత రైతులు మోసపోవద్దని మార్కెట్ యార్డులోనే తమ పంటను విక్రయించాలని పేర్కొన్నారు, తూకాల్లో ఎలాంటి అవకతవకలు లేకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని మార్కెట్ అధికారులకు సూచించారు, చైర్మన్ వెంట రైతులు, మార్కెట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జడ్పి హై స్కూల్‌ను సందర్శించిన జిల్లా చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ సుబ్బలక్ష్మి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం చిట్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వనపర్తి జిల్లా విద్యాశాఖ విభాగానికి చెందిన జిసిడిఓ గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ సుబ్బలక్ష్మి సందర్శించారు. జిల్లాలో పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా చిట్యాల కు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె.గణేష్ కుమార్ వనపర్తి జిల్లా చెలిమి సంస్థ అధ్యక్షుడు, ఆంగ్లోపాధ్యాయుడు సిద్ది రవి ఆధ్వర్యంలో శాలువా, పుష్పగుచ్ఛంతో ఆమెను సన్మానించడం జరిగింది,. ఈ సందర్భంగా జిసిడిఓ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థినీలు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ విద్యాభివృద్ధిని సాగించాలని బాలికలకు సూచించారు., డీసీబీ సెక్రెటరీ చంద్రశేఖర్ ఏఎంఓ మహానంది పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల పండిత్ గిరి రాజా చారి, సంజీవయ్య, వరదాచారి రుద్రమదేవి, పిడి శ్రీనివాసులు, గోపాల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా శిక్షించ దగిన నేరం

### - జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఇందిర



**పాలమూరు మేజర్ న్యూస్:** మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరీ శిక్షింపదగిన నేరం అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర అన్నారు. గురువారం ఆమె తన ఛాంబర్‌లో మానవ అక్రమ రవాణా,వెట్టి చాకిరి పై ఎన్ఏఎస్‌సి ముద్రించిన పోస్టర్‌ను విడుదల చేశారు. 1976లో రూపొందించిన వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం ప్రకారం వెట్టి చాకిరీ నిషేధం అన్నారు. పురుషులు, మహిళలు, పిల్లలు మానవ అక్రమ రవాణా చేస్తే భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 143(2 నుండి 6), అనైతిక ట్రాఫిక్ నివారణ చట్టం సెక్షన్ 3,4,5,6,7,9 ప్రకారం శిక్షార్హం అని తెలిపారు.ప్రతి ఒక్కరూ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమం లో అర్బన్ డి.టి.కేసిరెడ్డి దేవేందర్, స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ దాసరి రాములు పాల్గొన్నారు.

## ఉద్యోగ కార్డులు ఉన్న ప్రతీ కుటుంబానికి ఉపాధి హామీ పథకం కింద పని కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా గట్టు మండలంలోని మండల మహిళా సమాఖ్య భవనాన్ని గురువారం రోజున ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ జాబ్‌కార్డు సృష్టి, డేటా ఎంట్రీ వివరాలను, రిజిస్టర్ లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో చర్చించి, ఉపాధి హామీ పనుల అమలుపై స్పష్టమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామీణ వర్గాల అభివృద్ధికి,వారికి అవసరమైన జీవనోపాధి భద్రత, సామాజిక రక్షణ మరియు సాధికారత కల్పించడానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని చేస్తుందని తెలిపారు. వ్యవసాయ పనులు పూర్తవుతున్న నేపథ్యంలో, ఉపాధి హామీ పనుల ద్వారా మరిన్ని గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి హామీలో ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, ప్రతి కుటుంబానికి జాబ్‌కార్డు ఉండేలా చర్యలు తీసుకుని, వారు పని కోసం డిమాండ్ చేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెరిగేలా క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పనులు పారదర్శకంగా సాగేందుకు ప్రతి పనికి సంబంధించి మెజర్‌మెంట్ బుక్ పూర్తిగా స్పష్టంగా ఉండాలని, పనుల కొలతలు, వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. అన్ని రిజిస్టర్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని, ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పనులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఉపాధి హామీ పథకంతో క్రింద చేపడుతున్న పనుల వివరాలను అడిగి కలెక్టర్ తెలుసుకున్నార్., ఏపీవోలు,ఈసీ,ఫీల్డ్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండి పనుల పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఎంపీడీఓ చెన్నయ్య,ఏపీఓ స్వామి,టెక్నికల్ అసిస్టెంట్స్, ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ, తదితరులు ఉన్నారు.

## క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకురావాలి

### - మాధారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని మాధారం మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న కబడ్డీ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ 34వ పోటీలో పాల్గొంటున్న కబడ్డీ క్రీడాకారులను గురువారం మండల కేంద్రంలో క్రీడా దుస్తులను ఆయన సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు చదువులో బాగా రాణించాలని ఈ ప్రాంతానికి మన జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి తమ భవిష్యత్తును బంగారమయం చేసుకోవాలని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా నేడు క్రీడలకు ఉన్న ప్రాధాన్యత మరి దేనికి లేదని, అందుకు నేటి యువతీ యువకులు, చిన్నారులు క్రీడల్లో బాగా రాణించి తమ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి తమ జీవితాలను ఉన్న స్థాయికి చేరుకునే విధంగా లక్ష్యం నేర్పరచుకొని ముందుకు వెళ్లాలని కోరారు. వారి వెంట మాజీ సర్పంచ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మ్యాకల శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రమణ, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, నాయకులు వహీద్, రవి వాల్మీకి, కంఠం రాములు, భాస్కర్, దార రాజు, దయాకర్, శ్రీశైలం వ్యాయమ ఉపాద్యాయులు ఉన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన మల్టీజోన్ -2 ఐజిపి సత్యనారాయణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా గురువారం రోజు మల్టీజోన్-2 ఐజిపి సత్యనారాయణ జోగులాంబ జూన్-7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపిఎస్ జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తో కలిసి ముందస్తు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. నారాయణపేట జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా ఎలిప్యాడ్ నుండి పెట్రోల్ బంకు వరకు అక్కడి నుండి మెడికల్ కాలేజ్ వరకు రూట్ బందోబస్తుని పరిశీలించారు. విఐపి కాన్వాయ్ వెళ్లే సమయం లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్ ఓపెనింగ్ పార్టీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పబ్లిక్ మీటింగ్కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహబూబ్నగర్ మరికల్ దేవరకద్ర నుండి వచ్చే వారికి అప్పక్పల్లి శివారులో మీటింగ్ ప్లేస్ కు రైట్ సైడ్ లో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని మరియు నారాయణపేట మక్తల్ నుండి పబ్లిక్ మీటింగ్ వచ్చే వారికి అప్పగిపల్లి శివారులో మీటింగ్ ప్లేస్ కి లెఫ్ట్ సైడ్ లో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని పబ్లిక్ మీటింగ్కు వచ్చే వారు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేయాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే డయల్100 కి ఫోన్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## తాండావాసుల దాహార్తిని తీర్చిన యువనేత అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** వేసవి కాలం మొదలు కాకముందే ఎండలు మండుతున్నాయి. అటువంటి సమయంలో త్రాగు నీటి కష్టాలు గ్రామాల్లో మొదలవుతాయని గుర్తించి సమస్యకు శాశ్వత పరిష్కారంగా బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.గిరిజన తాండాల దాహార్తిని తీర్చడానికి మండల పరిధిలోని కొర్రతాండాలో గ్రామ పంచాయతీలో సొంత ఖర్చులతో వేయించిన బోర్ ను మాజీ ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులతో కలసి ప్రారంభించడం జరిగింది. పుష్కలంగా నీరు రావాడంతో కొర్రతాండా వాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హన్యా నాయక్, యువనాయకులు కొర్రాథీరాం, తావుర్య, కొర్రపాండు, లింగ్యా తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ

నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757